సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు 8










## రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు తగదు

పాలిటి ★ ఎకానమి ★ బయాలజి




ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి



APPSC,TGPSC JL/DL/Group 2 Exams Special

# ప్రాచీన భారతదేశ చరిత్ర

## Concept based Questions

**1.** “ది వండర్ దట్ వాజ్ ఇండియా” పుస్తకాన్ని రచించినది ఎవరు?
1. ఆర్.సి. మజుందార్ 2. ఎ.ఎల్. భాష్యం
3. ఖురానా 4. ఫ్రెర్రీ

**2.** ఈ క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.
1. పీఠినికలు, భోజకులు, పైరిందులు, అభిరులు
2. మూతిబలులు,శబరులు, పుండ్రులు,పుళింద్రులు
3. యదు, పురు, తుర్వాస, అను, ఫక్తు
4. కదంబులు, సేనలు, పాలలు, ఆనందగోత్రలు

**3.** దేవతలకు, మనుషులకు మధ్యవర్తి అయిన రుగ్వేద కాలం నాటి దేవుడెవరు?
1. బ్రహ్మ 2. అగ్ని
3. ఇంద్ర 4. వరుణ

**4.** పూర్వ చరిత్రకు-చరిత్ర యుగానికి మధ్య స్పష్టమయిన తేడా చెప్పే లోహం ఏది?
1. రాగి 2. ఇత్తడి
3. ఇనుము 4. వెండి

**5.** ఈ క్రింది వానిలో వ్యవసాయపు పనులు గురించి, నాగళ్ళు గురించి వివరించే బ్రాహ్మణం ఏది?
1. ఐతరేయ బ్రాహ్మణం 2. శతపద బ్రాహ్మణం
3. గోపధ బ్రాహ్మణం 4. చాందోగ్య బ్రాహ్మణం

**6.** వేదాలలో కన్పించే ‘గార్గి’ తన సంవాదనతో ఎవరిని ఇబ్బంది పాలు చేసింది?
1. భరద్వాజ 2. యజ్ఞావల్క
3. వశిష్ట 4. అగస్య

**7.** ఈ క్రింది వానిలో ఏ వేదం రాజరిక లక్షణాల గురించి చెపుతుంది?
1. యజుర్వేదం 2. అధర్వణ వేదం
3. రుగ్వేదం 4. సామవేదం

**8.** ఈ క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి.
1. బ్రాహ్మణాలు 2. అరణ్యకాలు
3. ఉపనిషత్తులు 4. శ్రుతులు

**9.** వేదాలలో తరచుగా ద్విజులు అని పిలువబడనివారు ఎవరు?
1. శూద్రులు 2. బ్రాహ్మణులు
3. వైశ్యులు 4. క్షత్రియులు

**10.** వేదం ఎన్ని వివాహాలను అంగీకరించింది?
1. 2 2. 4 3. 5 4. 3

**11.** ఈ క్రింది వానిలో అనులోమ వివాహం ఏది?
1. శూద్ర కన్య వైశ్యుల వరుడితో వివాహం
2. క్షత్రియ కన్య వైశ్య కుమారుడితో వివాహం
3. క్షత్రియుడు బ్రాహ్మణ కన్యతో వివాహం
4. క్షత్రియ కన్య శూద్ర వరుడితో వివాహం

**12.** ఆర్యుల చేత సప్త సింధుగా పిలువబడిన ప్రాంతం ఏది?
1. కాశ్మీర్ 2. పంజాబ్
3. కాబూల్ 4. పైవన్నీ

**13.** దశరాజు గణ యుద్ధ విషయంలో ఇది నిజం కాదు?
1. రావి నదీ జలాల కోసం జరిగింది.
2. ఖూబా, కుమ్ర, గోమల్ నదీ బయళ్ళ కోసం జరిగింది.
3. విశ్వామిత్రుడు విపాశను రెండుగా చీల్చాడు
4. ఖూబా, కుమ్ర, జీలం, పచ్చిక బయళ్ళు కోసం జరిగింది.

**14.** విషానత్త అనగా?
1. ప్రజారంజక పాలకుడు 2. ప్రజా భక్షక పాలకుడు
3. నిరంకుశ పాలకుడు 4. గణాధిపతి

**15.** ఈ క్రింది వానిలో భిన్నమైనది గుర్తించండి?
1. పశ్చిమ భారత్-సుమ్రాట్
2. తూర్పు భారత్-సామ్రాట్
3. మధ్య భారత్ - విరాట్
4. దక్షిణ భారత్-భోజ

**16.** ఆర్యులలో తరచుగా కనపడే ‘సూత’ ఎవరు?
1. పన్ను వసూలు అధికారి 2. రథచోదకుడు
3. శూద్రుడు 4. వీరెవరూ కాదు

**17.** తొలి వేదకాలంలో ఏ కులవృత్తుల వారికి సమాజంలో విపరీత గిరాకీ ఉండింది?
1. కమ్మరి 2. కుమ్మరి
3. వడ్రంగి 4. రథచోదక

**18.** సూత్రవాఙ్మయన తెలియచేసిన విషయం ఏది?
1. వేదాల తరువాత, ఆర్యుల, జీవన విధానం
2. వేదాల ముందు ఆర్య జీవనం
3. వేద కాలంలో ఆర్య జీవనం
4. ఇతిహాసాల కాలంలో ఆర్యజీవనం

**19.** మలివేద ఆర్యుల కాలంలో తరచుగా కన్పించే ‘కృష్ణాల’ అనునది ఏమి సూచిస్తుంది?
1. రంగును 2. నదిని
3. రుచిని 4. విలువను

**20.** ఏ ధర్మ సూత్రం వర్ణ వ్యవస్థ కాఠిన్యానికి ప్రతీకగా నిలుస్తుంది?



1. గౌతమి ధర్మ సూత్రం
2. ఆపస్తంభ సూత్రం 3. యజ్ఞవల్క సూత్రం
4. గృహసూత్రం

**21.** మలివేద కాలంలో దున్నిన భూమిని ఇలా పిలిచారు?
1. ఉద్వార 2. ఉద్గార
3. ఉద్గాత 4. ఉద్భీజం

**22.** వైదిక ఆర్యులు ఇంద్రుని ఏ జంతు రూపంలో ఆరాధించారు?
1. గుర్రం 2. ఎద్దు
3. ఆవు 4. జింక

**23.** వైదికార్యులు సూరీడును ఏ జంతురూపంలో సమానంగా ఆరాధించారు?
1. గుర్రం 2. ఆవు
3. ఎద్దు 4. పులి

**24.** ఎర్రని గుర్రాలు కల రథంపై విహరించిన ఆకాశదేవత ఎవరు?
1. పుషు 2. సోమ
3. ఉష 4. అతిథి

**25.** రుగ్వేద కాలంలో విదేశీ వ్యాపారం నిర్వహించిన గణం ఏది?
1. ఫణిజ 2. రణిజ
3. తిల్మున్ 4. అలిక

**26.** రుగ్వేద కాలంలో శాంతి భద్రతల అధికారులను ఏమని పిలుస్తారు?
1. స్తపతు 2. శతపతి
3. ఉగ్ర 4. నందన

**27.** సమితికి అధ్యక్షుడైన చక్రవర్తిని తొలిఆర్యుల కాలంలో ఎలా పిలిచారు?
1. ఇశ్నా 2. వత్స
3. కుషిక 4. కులిక

**28.** కులిక, కుశిక, వజ్రం, అత్క.... ఆ పదాలకు అర్థం ఏమిటి?
1. గొడ్డలి 2. గద
3. బాడిత 4. రథం

**29.** మానవ జీవితాన్ని 4 ఆశ్రమాలుగా విభజించినది ఎవరు?
1. మనువు 2. యజ్ఞావల్క
3. భరద్వాజ 4. నారద

**30.** ఆర్య సంస్కృతిని దక్షిణాదికి తెచ్చిన ఋషి ఎవరు?
1. వశిష్టుడు 2. అగస్త్యుడు
3. భరద్వాజుడు 4. మిత్రుడు

**31.** దక్షిణ భారతదేశంలో ఆర్య సంస్కృతికి రూపాలుగా పిలువబడుతున్న ప్రజలు ఎవరు?
1. లంబాడీలు 2. చెంచులు
3. సవరలు 4. గోండ్‌లు

**32.** ఆర్యుల రాకడ సిద్ధాంతాన్ని వీరు చెప్పి ఉండలేదు?
1. నెహ్రింగ్ 2. పెంకా
3. వాన్‌లోవర్ 4. వాకంకర్

**33.** యుద్ధప్రియులైన ఆర్యులు పోషించని బలగం ఏది?
1. రథదళం 2. కాల్బలం
3. గజదళం 4. నౌకాదళం

**34.** ఆర్యుల కాలం నాటి కుండల తయారీలు లేని రంగు ఏది?
1. కాషాయం 2. బూడిద
3. నలుపు 4. ఆకుపచ్చ

**35.** ఆర్యుల కాలంలో చనిపోయినవారి అంత్య క్రియలను ఎక్కువగా ఇలా జరిపారు?
1. పూడ్చడం 2. కాల్చడం
3. ప్రకృతి దేవతలకు వదిలివేయడం
4. ప్రకృతి దేవతలకు వదిలిన తరువాత మిగిలిన ఎముకలను కాల్చడం

**36.** భారతదేశంలో ఈ క్రింది పేర్కొన్న ఏ జాతి మాంసాన్ని విపరీతంగా భుజించింది?
1. ఆల్పైన్ 2. నిగ్రిటో
3. కాకసాయిడ్ 4. మంగోలాయిడ్

**37.** “ధూమకేతు” గా పిలువబడిన వేద కాలపు దేవుడెవరు?
1. ఇంద్ర 2. అగ్ని 3. వరుణ 4. మిత్ర

**38.** ఈ క్రింది వారిలో భరతుడి సోదరుడు ఎవరు?
1. అస్తేయ 2. హస్తిన
3. ఇంద్ర 4. కుశిక

**39.** ఇతిహాసాల కాలంనాటి రాముడు ఎన్నాళ్ళు వనవాసం చేసాడు?
1. 12 2. 14 3. 18 4. 10

**40.** వనవాసానికి రాముడు-సీతలు దర్శించిన ‘పంచవటి’ ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నది ఒడ్డున ఉంది?
1. కృష్ణా 2. గోదావరి
3. తుంగభద్ర 4. కావేరి

**41.** ఈ క్రింది వానిలో భిన్నమైనది గుర్తించండి?
1. కృషాల 2. శతమాన
3. నిష్క 4. రూపక

**42.** ఈ క్రింది వానిలో బ్రహ్మావర్తనంలో లేనిది ఏది?
1. పంజాబ్ 2. సింధు
3. గాంధార 4. డాహాల

**43.** ఆర్యుల కాలంలో త్రిసామ్రాట్ మిత్ర మండలిలో లేనిది ఎవరు?
1. పురోహిత 2. సేనాని
3. గ్రామాణి 4. సచివ

**44.** యుద్ధ సమయల్లో ఆర్యులు సేవించిన మత్తుపానీయం?
1. సోమ 2. తేనె
3. సుర 4. సారాలాంటి ద్రాక్షపదార్థం

**45.** ఈ క్రింది వానిలో కట్నం తీసుకోవడం చేసుకునే వివాహాన్ని ఏమంటారు?
1. అర్ష 2. బ్రహ్మ
3. ప్రజాపతి 4. దైవ

**46.** నియోగవివాహ పద్ధతి ఎక్కువగా ఈ కాలంలో ఉంది.
1. తొలివేదం 2. మలివేదం
3. ఇతిహాసం 4. తొలివేదం ముందు

**47.** ఆర్యుల వేషం అయిన ‘ఉష్ణీష్ణం’ అనగా?
1. ఉత్తరీయం 2. తలపాగా
3. చెవిరింగులు 4. చేతికడియాలు

**48.** బ్రహ్మణములలోని ప్రధాన విషయం ఏది?
1. యోగసాధన
2. ప్రార్థన-యజ్ఞాల గురించి
3. అరణ్యకములపై భాష్యములు
4. పరమాత్మ గురించి

**49.** హరప్పా ప్రజల విషయంలో ఇది నిజం?
1. రాతి, రాగి, కంచు ఎక్కువగా వాడారు
2. రాతి, రాగి తక్కువగా, కంచు ఎక్కువగా వాడారు.
3. రాతి, రాగి కంచులను సమానంగా వాడారు
4. రాతి ఎక్కువగా, రాగి తక్కువగా, కంచు అతి తక్కువగా వాడారు.

**50.** హరప్పా నాగరికత విస్తృతంగా ఉన్న ప్రాంతాలు ఏవి?
1. పంజాబ్, రాజస్థాన్, గుజరాత్
2. పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్
3. హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ
4. గుజరాత్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్

**జవాబులు :**

1)2, 2)4, 3)2, 4)3, 5)2, 6)2, 7)2, 8)4, 9)1, 10)2, 11)1, 12)4, 13)4, 14)2, 15)3, 16)2, 17)3, 18)1, 19)4, 20)1, 21)1, 22)2, 23)1, 24)3, 25)1, 26)3, 27)2, 28)2, 29)1, 30)2, 31)1, 32)4, 33)4, 34)4, 35)2, 36)3, 37)2, 38)2, 39)2, 40)2, 41)4, 42)4, 43)4, 44)3, 45)3, 46)1, 47)2, 48)2, 49)3, 50)1



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ఇండియన్ పాలిటి ఆదేశక సూత్రాలు

**ఆదేశక సూత్రాలు**

( Directive Principles of State Policy)

(గత వారం తరువాయి... )

**2. గాంధీయ సూత్రాలు** (Gandhian Principles)

❍ ఇవి మహాత్మా గాంధీ ఆలోచనలపై ఆధారపడ్డాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ఆయన ప్రతిపాదించిన గ్రామ స్వరాజ్యం మరియు ఆత్మనిర్భరత ఆలోచనలను ప్రతిబింబిస్తాయి.

1. గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం, స్థానిక స్వయం పాలన యూనిట్లుగా చేయడం.(ఆర్టికల్ 40)
2. గ్రామీణ ప్రాంతాల్లో చేతివృత్తి / కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం. (ఆర్టికల్ 43)
3. సహకార సంఘాల ఏర్పాటు, స్వతంత్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం. (ఆర్టికల్ 43B)
4. ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాల విద్యా-ఆర్థిక ప్రయోజనాలను రక్షించడం. (ఆర్టికల్ 46)
5. ప్రజల జీవన ప్రమాణ స్థాయి ని పెంపొందించడం , మద్యపానం మరియు మాదకద్రవ్యాల వినియోగం నిషేధించడం. (ఆర్టికల్ 47)
6. ఆవులు, దూడలు మరియు పశువుల వధ నిషేధం, వాటి జాతి అభివృద్ధి. వ్యవసాయం, పాడి పరిశ్రమలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం (ఆర్టికల్ 48)
7. పర్యావరణం, అడవులు, వన్యప్రాణులను రక్షించడం. (ఆర్టికల్ 48A)
8. జాతీయ ప్రాధాన్యత గల కళాత్మక, చారిత్రక స్మారకాలను రక్షించడం. (ఆర్టికల్ 49)

**3. స్వేచ్ఛావాద-ఉదారవాద సూత్రాలు** (Liberal Principles)

1. దేశమంతటా ఒకే విధమైన పౌర చట్టవ్యవస్థ / ఉమ్మడి సివిల్ కోడ్ (Uniform Civil Code) అమలు చేయడం. (ఆర్టికల్ 44)
2. ఆరేళ్ల లోపు పిల్లలకు సంరక్షణ, ప్రాథమిక విద్య అందించడం. (ఆర్టికల్ 45)
3. న్యాయవ్యవస్థను కార్యనిర్వాహక శాఖ నుండి వేరు చేయడం. (ఆర్టికల్ 50)
4. అంతర్జాతీయ శాంతి, భద్రత, న్యాయబద్ధమైన సంబంధాలను కాపాడడం, ఒప్పందాల గౌరవం, వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడం. (ఆర్టికల్ 51)

**ఆదనపు సూత్రాలు** (NEW DIRECTIVE PRINCIPLES)

42వ సవరణ చట్టం, 1976 ద్వారా నాలుగు కొత్త సూత్రాలు చేర్చబడ్డాయి

1. పిల్లల ఆరోగ్య అభివృద్ధి (ఆర్టికల్ 39), పేదలకు ఉచిత న్యాయ సహాయం (ఆర్టికల్ 39A), పరిశ్రమలలో కార్మికుల భాగస్వామ్యం (ఆర్టికల్ 43A), పర్యావరణం, అడవులు, వన్యప్రాణుల రక్షణ (ఆర్టికల్ 48A)
2. 44వ సవరణ చట్టం, 1978 ద్వారా ఆదాయం, స్థితి, సదుపాయాలు, అవకాశాల్లో అసమానతలను తగ్గించే సూత్రం చేర్చబడింది (ఆర్టికల్ 38).
3. 86వ సవరణ చట్టం, 2002 ద్వారా ఆర్టికల్ 45 సవరిస్తూ, ప్రాథమిక విద్యను మౌలిక హక్కుగా (Article 21A) మార్చి, ఆరేళ్ల లోపు పిల్లలకు ప్రాథమిక విద్య మరియు సంరక్షణ అందించాలనే సూత్రాన్ని చేర్చింది.
4. 97వ సవరణ చట్టం, 2011 ద్వారా సహకార సంఘాలకు సంబంధించిన కొత్త సూత్రం (ఆర్టికల్ 43B) చేర్చబడింది, దీని ప్రకారం సహకార సంఘాల స్వచ్ఛంద స్థాపన, స్వతంత్ర కార్యకలాపాలు, ప్రజాస్వామ్య నియంత్రణ ప్రోత్సహించాలి.

**రాష్ట్రపాలన మార్గదర్శక సూత్రాలపై విమర్శలు** (CRITICISM OF THE DIRECTIVE PRINCIPLES)

రాజ్యాంగ సమితి సభ్యులు మరియు ఇతర రాజ్యాంగ, రాజకీయ నిపుణులు ఈ మార్గదర్శక సూత్రాలను ఈ కింద పేర్కొన్న కారణాల వల్ల విమర్శించారు:

**1. న్యాయబద్ధమైన శక్తి లేని విధానం** (No Legal Force)

ప్రధానంగా న్యాయపరంగా అమలు చేయలేనివి (Non-Justiciable) కావడం కారణంగా విమర్శలు ఎదుర్కొన్నాయి.

❍ కె.టి. షా వీటిని "పవిత్రమైన, కానీ అవసరం లేని సూచనలు (Pious Superfluities)"గా, మరియు "బ్యాంక్ ఖాతాపై చెక్, బ్యాంక్ వద్దే వనరులు ఉంటే మాత్రమే చెల్లించదగినది"తో పోల్చారు.

❍ నాసిరుద్దీన్ వీటిని "నూతన సంవత్సరం సంకల్పాలే, జనవరి 2వ తేదీననే ఉల్లంఘించబడతాయి" అని చెప్పాడు.

❍ టి.టి. కృష్ణమాచారి వీటిని "భావోద్వేగాల చెత్తబాక్స్ (Dustbin of Sentiments)"గా పేర్కొన్నారు.

❍ కె.సి.వేర్ వీటిని "లక్ష్యాల మరియు ఆశయాల మానసిక ప్రకటన (Manifesto of Aims and Aspirations)"గా, నైతిక ఉపన్యాసం (Moral Homily) మాత్రమేగా పేర్కొన్నారు.

❍ సర్ ఐవర్ జెన్నింగ్స్ వీటిని "పవిత్రమైన ఆశయాలు (Pious Aspirations)"గా మాత్రమే భావించారు.

**2. తర్కసమ్మతంగా క్రమబద్ధం కాని విధానం** (Illogically Arranged)

❍ విమర్శకులు మార్గదర్శక సూత్రాలు తర్కసమ్మతంగా క్రమబద్ధం కాకపోవడమను, ఒక సుస్థిర తత్వవిధానం లేకపోవడంను పేర్కొన్నారు.

❍ ఎన్. శ్రీనివాసన్: "మార్గదర్శకాలు సరిగ్గా వర్గీకరించబడలేవు మరియు తర్కసమ్మతంగా ఏర్పాటు చేయబడలేదు. తక్కువ ముఖ్యమైన సమస్యలను అత్యంత ముఖ్యమైన ఆర్థిక, సామాజిక ప్రశ్నలతో మిక్స్ చేస్తుంది. ఆధునిక మరియు పాత, తర్కం మరియు శాస్త్రంపై ఆధారపడ్డ సూచనలు, భావోద్వేగాల మరియు పూర్వగ్రహాలపై ఆధారపడిన సూచనలతో కలిపి ఉంచబడతాయి."

❍ సర్ ఐవర్ జెన్నింగ్స్ కూడా వీటికి క్రమబద్ధమైన తత్వం లేదని సూచించారు.

**3. సంరక్షణావాదం** (Conservative)

❍ సర్ ఐవర్ జెన్నింగ్స్ ప్రకారం, మార్గదర్శక సూత్రాలు 19వ శతాబ్దపు బ్రిటిష్ రాజకీయ తత్వం ఆధారంగా ఉన్నాయి. ఆయన వ్యాఖ్య:

❍ "సిడ్నీ వెబ్ మరియు బియాట్రిస్ వెబ్ ఆత్మలు గ్రంథ పేజీల ద్వారా నడుస్తున్నాయి. రాజ్యాంగంభాగం IV 'ఫాబియన్ సామ్యవాదాన్ని సామ్యవాదంలేకుండా' ప్రతిబింబిస్తుంది. వీటిని 20వ శతాబ్ద మధ్యలో భారతదేశానికి సరిపోయేలా భావిస్తారు. 21వ శతాబ్దానికి ఇవి సరిపోతాయా అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేముబీ కానీ ఇవి పూర్తిగా పాతపడిపోతాయని చాలా సాధ్యమే."

**4.రాజ్యాంగ సంబంధ ఘర్షణ** (Constitutional Conflict)

❍ కె. సంతానం ప్రకారం, మార్గదర్శక సూత్రాలు క్రింద విధంగా రాజ్యాంగ ఘర్షణలకు దారితీస్తాయి:

1. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య
2. రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రి మధ్య
3. గవర్నర్ మరియు ముఖ్యమంత్రి మధ్య

ఉదాహరణలు:

❍ కేంద్రం రాష్ట్రాలకు మార్గదర్శక సూత్రాల అమలు సంబంధంగా ఆదేశాలు ఇవ్వవచ్చు. అమలు కానట్లయితే, రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయవచ్చు.

❍ ప్రధానమంత్రి పార్లమెంట్ ద్వారా మార్గదర్శక సూత్రాలను ఉల్లంఘించే బిల్లును నిష్పత్తిచేస్తే, రాష్ట్రపతి ఆ బిల్లును తిరస్కరించవచ్చు.

❍ రాష్ట్ర స్థాయిలో గవర్నర్ మరియు ముఖ్యమంత్రి మధ్య కూడా అదే రకమైన ఘర్షణ సంభవించవచ్చు.

**సత్య ఇర్గదిండ్ల**
**SATYA SIR APP**
**9177323403**



# ఎకానమి

**APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL**

**భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడిబిఐ)**

❍ పరిశ్రమలు తమ కార్యకలాపాలను నిర్వహించడానికి అవసరమైన ఆర్థిక / విత్త సహాయాన్ని అందించే సంస్థలను 'పారిశ్రామిక విత్త సంస్థలు' అంటారు.

❍ ఈ పారిశ్రామిక విత్త సంస్థలు అటు జాతీయ స్థాయిలో, ఇటు రాష్ట్ర స్థాయిలో ఉంటాయి.

❍ జాతీయ స్థాయిలో / అఖిల భారత అభివృద్ధి బ్యాంకులలో పరిశ్రమలకు కావలసిన విత్త సహాయాన్ని అందించే సంస్థలలో ఐడిబిఐ ఒకటి మరియు ముఖ్యమైనది.

❍ ఐడిబిఐ - ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బాంక్ ఆఫ్ ఇండియా / భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు.

❍ ఐడిబిఐ ని 1964 జులై 1న ఆర్‌బిఐకి అనుబంధంగా ఏర్పాటు చేసారు.

❍ ఐడిబిఐ ప్రధాన కార్యాలయం ముంబాయి (మహారాష్ట్ర) లో ఉంది.

❍ ఐడిబిఐ 1976 ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం కిందకు బదిలీ చేయడం వలన ప్రభుత్వ సంస్థగా మారింది.

❍ ఇది పరిశ్రమలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దీర్ఘకాలిక సహాయాన్ని అందిస్తుంది.

❍ 2004 అక్టోబరు 11 నుండి లిమిటెడ్ బ్యాంకు గా షెడ్యూల్ బ్యాంకుగా పనిచేస్తుంది.

❍ ఐడిబిఐ ప్రస్తుతం యూనివర్సల్ బ్యాంకుగా పనిచేస్తున్నది.

❍ 2020 డిసెంబరు 31 నాటికి ఐడిబిఐ కి 2095 శాఖలు, 3394 ఏటిఎమ్ & సిఆర్ఎమ్‌లు ఉన్నాయి.

❍ ఐడిబిఐ హోల్‌సేల్ బ్యాంకింగ్, రిటైల్ బ్యాంకింగ్, ట్రెజరీ బ్యాంకింగ్ / సర్వీసెస్ మరియు ఇతర బ్యాంకింగ్ ఆపరేషన్లు అనే నాలుగు విభాగాలలో పనిచేస్తుంది.




❍ ఐడిబిఐకి 6 అనుబంధ సంస్థలు కూడా ఉన్నాయి.

1. ఐడిబిఐ హోం ఫైనాన్స్ లిమిటెడ్
2. ఐడిబిఐ గిల్ట్స్ లిమిటెడ్
3. ఐడిబిఐ ఇంటెక్ లిమిటెడ్
4. ఐడిబిఐ కాపిటల్ మార్కెట్ సర్వీసెస్ లిమిటెడ్
5. ఐడిబిఐ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్
6. ఐడిబిఐ మానుఫాక్చరింగ్ ట్రస్ట్ కంపెనీ లిమిటెడ్

**పారిశ్రామిక క్షేత్రాలు :**

❍ 1977 పారిశ్రామిక విధాన తీర్మానంలో చిన్న తరహా పరిశ్రమల ప్రాధాన్యతలో భాగంగా పారిశ్రామిక క్షేత్రాలను ఏర్పాటు చేసారు.

❍ పారిశ్రామిక వికేంద్రీకరణ లక్ష్య సాధనలో భాగంగా వివిధ ప్రాంతాలలో చిన్న, చిన్న పారిశ్రామిక వాడలను ఏర్పరిచి వాటి ద్వారా స్థానికంగా లభించే వనరులను, ఉద్యమిత్వము, మూలధనం ఉపయోగించి స్థానిక అవసరాలను తీర్చడం, ఉద్యోగ అవకాశాలను కల్పించడం అనే లక్ష్యాలతో ఈ పథకం రూపొందించబడినది.

❍ చిన్న పరిశ్రమల స్థాపనకు కేటాయించిన స్థలం 60 ఎకరాల కంటే తక్కువగా ఉంటే దానిని పారిశ్రామిక వాడ అంటారు.

❍ పారిశ్రామిక వాడల కలయికనే పారిశ్రామిక క్షేత్రం అంటారు.

❍ భారతదేశంలో పారిశ్రామిక క్షేత్రాలను 1979 మే 2 న ప్రారంభించారు.

❍ అనేక చిన్న పరిశ్రమలు కేంద్రీకృతమైన ప్రాంతాన్ని పారిశ్రామిక క్షేత్రం అంటారు.

❍ చిన్న పరిశ్రమల స్థాపనకు కేటాయించిన స్థలం 60 ఎకరాల కంటే ఎక్కువగా ఉంటే దానిని పారిశ్రామిక క్షేత్రం అంటారు.

**లక్ష్యాలు :**

❍ పారిశ్రామిక రంగాన్ని విస్తరించడం.

❍ ముఖ్యంగా చిన్న పరిశ్రమల అభివృద్ధి

❍ ప్రాంతీయ అసమానతలను తొలగించడం

❍ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగితను నివారించడం.

❍ పెద్ద పరిశ్రమలకు కావలసిన అనుషంగిక పరిశ్రమలను స్థాపించడం.

❍ నూతన పరిశ్రమల స్థాపన, విస్తరణ, అభివృద్ధికి కావలసిన అవస్థాపన సౌకర్యాలను అందించడం.

❍ ఉపాధి అవకాశాలను పెంచడం.

**ప్రగతి :**

❍ పారిశ్రామిక క్షేత్రాలకు సంబంధించి మొదటి రెండు ప్రణాళికలలోను దేశ మొత్తంగా 60 పారిశ్రామిక క్షేత్రాలు స్థాపించగా, మూడవ ప్రణాళిక కాలం నాటికి 300 క్షేత్రాలు, 1973 నాటికి 585 క్షేత్రాలు స్థాపించబడినాయి.

❍ ఇలా వివిధ ప్రణాళికల కాలంలో పారిశ్రామిక క్షేత్రాల స్థాపన, విస్తరణ అభివృద్ధి జరిగింది. తద్వారా ఉపాధి అవకాశాలు పెరగటమే కాకుండా పారిశ్రామిక విస్తరణ జరిగింది.

**ఎం.అన్నారెడ్డి**
**సీనియర్ ఫ్యాకల్టీ**
**హనుమకొండ.**



APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ఆధ్వర్యంలో దేశంలోని 3 పోర్టులను గ్రీన్ హైడ్రోజన్ హబ్స్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ 3 పోర్టులు ఎక్కడెక్కడ ఉన్నాయి?
  **దీన్ దయాళ్ పోర్ట్, గుజరాత్, వి.ఓ. చిదంబరనాథ్ పోర్ట్ అథారిటీ, తమిళనాడు, సారదీప్ పోర్ట్ అథారిటీ, ఒడిశా**
- విర్టస్ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ అథ్లెట్ జీవాంజి దీప్తి సత్తా చాటింది. దీనిలో ఆమె ఎన్ని స్వర్ణాలు గెలిచింది?
  **రెండు స్వర్ణాలు (200మీ., 400 మీ)**
- సస్టైనబుల్ ట్రేడ్ ఇండెక్స్ 2025లో ఇండియా ర్యాంక్ ఎంత?
  **23**
- 2025–26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి రేటు అంచనాను ప్రపంచ బ్యాంక్ 6.3% నుండి ఎంతకు సవరించింది?
  **6.5%**
- వినూత్న విధానాలతో నేషనల్ పార్క్ పరిరక్షణ కోసం కృషి చేసిన కాజిరంగా నేషనల్ పార్క్ డైరెక్టర్‌ను కెంటన్ ఆర్ మిల్లర్ అవార్డు వరించింది. ఆమె ఎవరు?
  **సోనాలి గోష్** (ఫస్ట్ ఇండియన్, వరల్డ్ కమిషన్ అన్ ప్రొటెక్టెడ్ ఏరియాస్ దీన్ని ప్రకటించింది)
- భారతదేశంలోకి చైనా బాణసంచా అక్రమ రవాణాను ఆపడానికి డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటలిజెన్స్ ప్రారంభించిన ఆపరేషన్ పేరేమిటి?
  **ఆపరేషన్ ఫైర్ ట్రైల్**
- 125వ ఇండియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఐఎఫ్ఏ) షీల్డ్ 2025ని ఏ ఫుట్‌బాల్ జట్టు గెల్చుకుంది?
  **మోహన్ బగన్ సూపర్ జెయింట్**
- భారతీయ శాస్త్రీయ నృత్యంతో పాటు సమాజానికి చేసిన కృషికిగాను కింగ్ చార్లెస్–3 గౌరవ బ్రిటీష్ సామ్రాజ్య పతకాన్ని అందుకున్న తొలి మహిళ కళాకారిణిగా నిలిచింది ఎవరు? (భారతీయ మూలాలు ఉన్న బ్రిటన్ మహిళ)
  **అరుణిమా కుమార్**
- భారతదేశంలో అధీకృత ఆర్థిక నిర్వాహకుడు (ఏఇఓ) కార్యక్రమం ఏ అంతర్జాతీయ చట్రం కింద పనిచేస్తుంది?
  **ప్రపంచ కస్టమ్స్ సంస్థ (డబ్ల్యుసిఓ)**
- కొత్తగా కనుగొన్న మొక్క జాతి టెట్రాటెనియం మనీలాలియనం కేరళలోని ఏ జాతీయ ఉద్యాన వనంలో కనుగొనబడింది?
  **ఎరవికులం జాతీయ ఉద్యానవనం**
- 47వ ఏషియన్ సమ్మిట్ 2025కి ఆతిథ్యం ఇచ్చే దేశం ఏది?
  **మలేషియా (అక్టోబర్ 26–28 వరకు)**
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని మోదీ 2025 అక్టోబర్ 11న ప్రారంభించారు. అయితే దీని వ్యయం ఎంత?
  **రూ. 24,000 కోట్లు**
- గాజాతో శాంతి ఒప్పందం కుదిర్చి హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలకు కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయేల్ దేశం ప్రకటించిన పురస్కారం ఏది?
  **ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్**
- 2025 సంవత్సరానికి పట్టణాభివృద్ధి సంవత్సరంగా ప్రకటించిన రాష్ట్రం ఏది?
  **గుజరాత్**
- ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య అథ్లెట్స్ కమిషన్‌కు పి.వి. సింధు ఎన్నోసారి ఎన్నికయ్యారు?
  **3వ సారి**
- లైఫై టెక్నాలజీలో రేడియో తరంగాల ద్వారా కాకుండా కాంతి ద్వారానే డేటా ట్రాన్స్‌ఫర్ చేస్తూ ప్రపంచంలోనే తొలి అండర్ వాటర్ ఇంటర్వ్యూ నిర్వహించారు. అయితే ఆ దేశం ఏది?
  **పలావ్**
- ఆర్చరీ ప్రపంచకప్ 2025లో మహిళల కంపౌండ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన తొలి భారత మహిళ ఆర్చర్ ఎవరు?
  **జ్యోతి సురేఖ వెన్నం.**
- అంతర్జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు దినోత్సవం ఎప్పుడు? అలాగే 2025 థీమ్ ఏమిటి?
  **అక్టోబరు 13,**
  **థీమ్ ఫండ్ ఎట్ జిలెన్స్ నాట్ డిజాస్టర్స్**










- భారతదేశంలో మహిళ వ్యవస్థాపకులకు సాధికారత కల్పించేందుకు 'వుయ్ రైజ్' ఇనీషియేటివ్‌ను ఏ సంస్థ ప్రారంభించింది?
  **నీతి ఆయోగ్**
- ది అవెండస్ వెల్త్ హురున్ ఇండియా అండర్ 35 విడుదల చేసిన లిస్ట్‌లో దేశ పారిశ్రామిక రంగంలో యువతరం తన సత్తా చాటింది. ఈ జాబితాలో తొలి స్థానంలో నిలిచిన యువ పారిశ్రామికవేత్త ఎవరు?
  **హర్థిక్ కొఠియా (రెజన్ సోలార్ ఫౌండర్)**
- వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మోడరన్ మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ విడుదల చేసిన ఎయిర్ ఫోర్స్ పవర్ ర్యాంకింగ్స్ 2025లో భారత్ 3వ స్థానంలో ఉంది. అయితే తొలి రెండు స్థానాల్లో ఉన్న దేశాలు ఏవి?
  **అమెరికా, రష్యా**
- నోబడీస్ గర్ల్ : ఎ మెమోరీ ఆఫ్ సర్వైవింగ్ ఎబ్యూజ్ ఆఫ్ ఫైటింగ్ ఫర్ జస్టిస్ – పుస్తక రచయిత ఎవరు?
  **వర్జీనియా గియఫ్రి (అమెరికన్ న్యాయవాది)**
- ఇటీవల బొలీవియా దేశానికి అధ్యక్షుడిగా ఎన్నికైంది ఎవరు?
  **రోడ్రిగో పాజ్ పెరీరా**
- ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది బాలికలు పాఠశాలకు వెళ్లడం లేదని యునెస్కో తాజా నివేదికలో పేర్కొంది?
  **133 మిలియన్ల మంది**
- ఇటీవల ట్రకోమా రహిత 26వ దేశంగా ఏ దేశంను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది?
  **ఫిజీ**
- భారతదేశం తొలిసారిగా స్వదేశీయంగా అభివృద్ధి చేసిన యాంటిబయాటిక్ పేరేంటి?
  **నాఫిత్రోమైసిన్**
- సివిల్ మిలిటరీ ఫ్యూజన్ యాజ్ ఎ మెట్రిక్ ఆఫ్ నేషనల్ పవర్ & కాంప్రెహెన్సివ్ సెక్యూరిటీ పుస్తక రచయిత ఎవరు?
  **రాజ్ శుక్లా**
- ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుకు మోంథ అని ఏ దేశం పేరు పెట్టింది?
  **థాయ్‌లాండ్**
  (మోంథ అనగా థాయ్ భాషలో సువాసన గల పువ్వు)
- భారత్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకి ఇటీవల రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి.అవి ఏవి?
  **వరల్డ్స్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ 2025 మరియు బెస్ట్ బ్యాంక్ ఇన్ ఇండియా 2025**
- మడగాస్కర్ కొత్త అధ్యక్షుడుగా ఇటీవల ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
  **మైఖెల్ రణ్‌ద్రియా నిరినా**
- మోడీస్ మిషన్ పుస్తక రచయిత ఎవరు?
  **బెర్జిస్ దేశాయ్**
- పట్టణ విపత్తు నిర్వహణను బలోపేతం చేసేందుకు రియల్ టైమ్ వరద అంచనా వ్యవస్థను ప్రారంభించిన మొదటి భారతీయ నగరం ఏది?
  **చెన్నై**
- కఫాలా వ్యవస్థను రద్దు చేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకున్న దేశం ఏది?
  **సౌదీ అరేబియా** (కఫాలా అనగా అరబిక్ భాషలో స్పాన్సర్‌షిప్ అని అర్థం)
- లేహ్ పట్టణంలో 2025, సెప్టెంబరులో జరిగిన హింసపై కేంద్ర హెూం శాఖ ఎవరి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది?
  **సురేంద్రనాథ్**
- 2025 గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో భారతదేశ స్థానం ఎంత?
  **102వ స్థానం.**
- ప్రపంచంలోనే తొలిసారిగా అణుశక్తితో నడిచే క్రూయిజ్ క్షిపణి 9ఎమ్730 బ్యురేవేస్తనిక్ ని ఏ దేశం అభివృద్ధి చేసింది?
  **రష్యా**
- ఎ.పి.లో శోభా గ్రూప్ సంస్థ రూ. 100 కోట్లతో వరల్డ్ క్లాస్ లైబ్రరీ ని నిర్మిస్తుంది. అయితే ఈ సంస్థ ఏ దేశానికి చెందినది?
  **యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్**
- ఇటీవల భారత రాయబారిగా నగ్మా మహమ్మద్ మాలిక్ ఏ దేశంలో నియమితులయ్యారు?
  **జపాన్**
- ఇటీవల భారత్ ఎక్కడ మైత్రి–2 అనే కొత్త పరిశోధన కేంద్రాన్ని 2029 జనవరి నాటికి ఏర్పాటు కోసం రూ. 200 కోట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ కేటాయించింది?
  **అంటార్కిటికాలో** (ఇప్పటివరకు 3 నిర్మించింది. అవి 1. దక్షిణ గంగోత్రి (1983), 2. మైత్రి (1988), 3. భారతి (2012)
- 69వ జాతీయ పాఠశాల క్రీడలు ఎక్కడ జరిగాయి?
  **శ్రీనగర్‌లో**
- గ్లోబల్ ఫారెస్ట్ రిసోర్సెస్ అసెస్మెంట్–2025 నివేదికలో భారత్ స్థానం ఎంత? అలాగే మొదటి 3 దేశాలు ఏవి?
  **భారత్ స్థానం 09, (రష్యా, బ్రెజిల్, కెనడా)**
- 2025 బ్రిటీష్ అకాడమీ బుక్ ప్రైజ్‌ను భారత సంతతికి చెందిన సునీల్ అమృత్‌కి ప్రకటించారు. అయితే అది ఏ రచనకు?
  **ది బర్నింగ్ ఎర్త్ : యాన్ ఎన్వైర్‌మెంటల్ హిస్టరీ ఆఫ్ ది లాస్ట్ 500 ఇయర్స్**
- మహారాష్ట్రలోని ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరు ఏ విధంగా మార్చారు?
  **ఛత్రపతి శంభాజీనగర్ రైల్వేస్టేషన్** (నగరం పేరు 2023లోనే మార్చారు)
- 2026 శీతాకాల ఒలింపిక్స్‌కు టార్చ్ బేరర్‌గా ఎంపికైన భారతదేశపు మొట్టమొదటి వ్యక్తిగత ఒలింపిక్ బంగారు పతక విజేత ఎవరు?
  **అభినవ్ బింద్రా**
- ప్రముఖ ఒడియా రచయిత గోపినాథ్ మొహంతి రాసిన దాది–బుధి నవలను తెలుగులో ఈత చెట్టు దేవుడు అనే పేరుతో అనువదించినందుకు గాను ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం 2024 ఎవరు గెల్చుకున్నారు?
  **తుర్లపాటి రాజేశ్వరి**
- ది బర్నింగ్ ఎర్త్ – యాన్ ఎన్విరాన్‌మెంట్ హిస్టరీ ఆఫ్ లాస్ట్ 500 ఇయర్స్ పుస్తకాన్ని రచించినందుకు భారత సంతతికి చెందిన ఎవ రికి బ్రిటీష్ అకాడమి బుక్ ప్రైజ్ 2025 వచ్చింది?
  **సునీర్ అమృత**
- కేథరిన్ కొన్నోలి ఇటీవల ఏ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
  **ఐర్లాండ్**

ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్



# రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు తగదు

**రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం గడువు విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగంలోని 143వ నిబంధన కింద 14 ప్రశ్నలతో న్యాయ సలహా (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్) కోరిన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిస్తూ రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని పేర్కొంది.**

రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది.

రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై ద్రౌపది ముర్ము రాజ్యాంగంలోని 143వ నిబంధన కింద 14 ప్రశ్నలతో న్యాయ సలహా(ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్) కోరిన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం 111 పేజీలతో 11 ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

తమిళనాడుకు చెందిన పది బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టటంతో అవి ఆమోదం పొందినట్లు పరిగణిస్తున్నామని ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తీర్పును కేంద్ర ప్రభుత్వం సవాలు చేయకుండా మీకు ఆ అధికారాలు ఉన్నాయా చెప్పండంటూ సుప్రీంకోర్టును రాష్ట్రపతి ద్వారా న్యాయ సలహా కోరింది. దీనికి సమాధానంగా సుప్రీంకోర్టు రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది.

గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. అవి...

1) ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియజేయడం.

2) ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం.

3) బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం

ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయ స్థానాలు గడువు విధించడం సరికాదని రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. "బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చు. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చు. తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. అయితే, ఒక బిల్లుకు ఆమోదం సుదీర్ఘ కాలం తెలపకపోతే దాన్ని ఆమోదించినట్టు భావించాల్సిందేనన్న వైఖరిని రాజ్యాంగం అనుమతించదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చు" అని రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. ఒక డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించినట్లుగానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది.



## రాష్ట్రపతి ప్రశ్నలు- సుప్రీంకోర్టు సమాధానాలు

**1) గవర్నర్ దగ్గరకు బిల్లు వచ్చినపుడు ఆయన ముందు ఉండే ఆప్షన్లు ఏమిటి?**

ఆమోదించవచ్చు. రాష్ట్రపతి పరిశీలనకు పంపొచ్చు. నిలిపి ఉంచవచ్చు. నిలిపి ఉంచితే ఆర్టికల్ 200లో చెప్పినట్లు తన సూచనలతో తప్పనిసరిగా శాసనసభకు పంపాలి. శాసనసభకు పంపడం అనేది మరో ఆప్షన్ కాదు. నిలిపిఉంచడంలో భాగమే. శాసనసభకు పంపితేనే నిలిపి ఉంచడానికి హేతువు లభిస్తుంది. కాబట్టి ఆమోదించకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదు. శాసనసభకు పంపకపోవడం సమాఖ్య వ్యవస్థను కించపరచడమే అవుతుంది. సభకు పంపకుండా గవర్నర్ దగ్గర పెట్టుకోవచ్చు అని కేంద్ర ప్రభుత్వం వాదనను తిరస్కరించింది. అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపితే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాల్సిన పనిలేదు. కానీ, తన దగ్గర ఉంచుకోకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపొచ్చు.

**2) గవర్నర్ బిల్లుపై నిర్ణయం తీసుకొనే సమయంలో మంత్రిమండలి సలహాకు కట్టుబడాలా?**

సాధారణంగా మంత్రిమండలి సలహా మేరకు నడుచుకోవాలి. అయితే, ఆర్టికల్ 200 కింద గవర్నర్‌కు విచక్షణాధికారం ఉంది. అందులో రెండో విభాగంలో "ఆయన అభిప్రాయంలో" అనే ప్రస్తావన ఉంది. కాబట్టి ఒక బిల్లును తిరస్కరించే అధికారం, రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం గవర్నర్‌కు ఉంది.

**3) గవర్నర్ ఆర్టికల్ 200 కింద విచక్షణ అధికారాన్ని ప్రదర్శించడాన్ని కోర్టులు విచారించగలవా?**

లేదు. ఆ విచక్షణాధికారాన్ని న్యాయస్థానాలు విచారించలేవు. తీసుకున్న నిర్ణయాల మంచీచెడును సమీక్షించలేవు. కానీ, సుదీర్ఘకాలం లేదా చెప్పుకోదగ్గ కారణం లేకుండా నిరవధికంగా ఎలాంటి చర్య లేకుండా బిల్లును దగ్గర పెట్టుకుని కూర్చుంటే కోర్టులు తమ అధికారాలను ఉపయోగించి పరిమిత ఆదేశాలు(మాండమస్) జారీ చేయవచ్చు. ఆర్టికల్ 200 కింద విధులు నిర్వర్తించమని గవర్నర్‌కు చెప్పొచ్చు. తగినంత సమయంలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయవచ్చు.

**4) ఆర్టికల్ 200 కింద గవర్నర్ల అధికారంపై న్యాయసమీక్ష విషయంలో కోర్టులకు ఆర్టికల్ 361 శిరోధార్యమా?**

అవును. గవర్నర్లు, రాష్ట్రపతి తమ విధుల నిర్వహణలో కోర్టులకు జవాబుదారీ కాదు అని చెబుతున్న ఆర్టికల్ 361 కోర్టులకు శిరోధార్యం. కానీ, గవర్నర్లు ఆర్టికల్ 200 కింద నిర్ణయం తీసుకోవడంలో సుదీర్ఘంగా ఏ చర్యా లేకుండా ఉంటే కోర్టులకు ఉన్న పరిమిత న్యాయ సమీక్ష అధికారాన్ని వినియోగించుకోకుండా ఈ 361 ఆర్టికల్ అడ్డుకోలేదు. విధుల నిర్వహణలో గవర్నర్‌కు వ్యక్తిగతంగా రక్షణ ఉంటుంది కానీ ఆయన కార్యాలయం కోర్టు విచారణ పరిధిలోనే ఉంది.

**5) గవర్నర్ల విధుల నిర్వహణలో రాజ్యాంగంలో ఎలాంటి కాలపరిమితి లేనపుడు కోర్టులు తీర్పుల ద్వారా కాలపరిమితి నిర్ణయించవచ్చా? అధికారాలను ఎలా ఉపయోగించాలో చెప్పొచ్చా?**

**6) ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి అధికారాల వినియోగం మీద కోర్టులు తీర్పులు ఇవ్వొచ్చా?**

**7) రాష్ట్రపతి అధికారాల వినియోగానికి సంబంధించి రాజ్యాంగంలో గడువులు కానీ, ఎలా చేయాలో కానీ చెప్పనపుడు కోర్టు తీర్పుల ద్వారా రాష్ట్రపతికి నిర్దేశించవచ్చా?**

(మూడు ప్రశ్నలకు ఒకే సమాధానం) ఆర్టికల్ 200, 201 రూపొందించిన విధానాన్ని చూస్తే రాజ్యాంగాధిపతులకు నిర్ణయాలు తీసుకోవడంలో పరిస్థితులను బట్టి ఎక్కువ సమయం తీసుకొనే వెసులుబాటు కల్పించినట్లే భావించాలి. సమాఖ్య, ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు చేసే క్రమంలో తలెత్తే భిన్న సందర్భాలను, పరిస్థితులు, పర్యవసానాలను దృష్టిలో పెట్టుకొని సమతూకంగా వ్యవహరించాలి. కోర్టులు నిర్దిష్టమైన గడువులు పెట్టడం రాజ్యాంగం జాగ్రత్తగా ఆలోచించి రాజ్యాంగాధిపతులకు కల్పించిన వెసులుబాటుకు వ్యతిరేకం. గవర్నర్లకైనా, రాష్ట్రపతి కైనా అదే వర్తిస్తుంది. కోర్టులు తీర్పులు ఇవ్వజాలవు.

**8)గవర్నర్లు బిల్లును పక్కనపెట్టినపుడల్లా లేదా రాష్ట్రపతి పరిశీలనకు బిల్లులు పంపినపుడల్లా రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టును న్యాయసలహా కోరాల్సి ఉంటుందా?**

కోరాల్సిన అవసరం లేదు. కారణంపై రాష్ట్రపతి సంతృప్తి చెందితే చాలు.

**9)గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం తీసుకొనే దశలో ఉండగా బిల్లుపై కోర్టులు తీర్పులు చెప్పగలవా? చట్టం కాకముందే బిల్లులోని అంశాలపై కోర్టులు నిర్ణయాలు తీసుకోగలవా?**

లేదు. చట్టం అమల్లోకి రావడానికి ముందు గవర్నర్లు, రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయాలేవీ కోర్టుల పరిశీలన పరిధిలోకి రావు. చట్టంగా మారిన తర్వాత మాత్రమే కోర్టులో సవాలు చేయవచ్చు.

**10)రాష్ట్రపతి, గవర్నర్లు జారీచేసే రాజ్యాంగబద్ధ ఆదేశాలకు బదులుగా సుప్రీంకోర్టు ఆర్టికల్ 142 కింద ఆదేశాలు జారీ చేయవచ్చా?**

కుదరదు. బిల్లులను నిర్దిష్ట గడువులోగా తేల్చకపోతే ఆమోదం పొందినట్లుగా భావించాలని ఆదేశించే అధికారం ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టుకు లేదు.

**11)గవర్నర్ ఆర్టికల్ 200 కింద ఆమోదం తెలపకుండా అసెంబ్లీ ఆమోదించిన బిల్లు చట్టం అవుతుందా?**

పదో ప్రశ్నకు సమాధానంలోనే ఈ విషయం ఉంది. గవర్నర్ ఆర్టికల్ 200 కింద ఆమోదం తెలపకుండా శాసనసభ ఆమోదించిన బిల్లు చట్టం కాబోదు. ఈ ఆర్టికల్ కింద గవర్నర్ అధికారాలను మరో రాజ్యాంగ వ్యవస్థ నెరవేర్చే అవకాశం లేదు.

**12) ఏదైనా కేసును విచారిస్తున్నపుడు రాజ్యాంగ నిబంధనలకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని గ్రహిస్తే తీర్పు ఇవ్వకుండా ఆర్టికల్ 143(3) కింద ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాల్సిన బాధ్యత సదరు బెంచ్‌కు లేదా?**

రాష్ట్రపతి న్యాయసలహా కోరిన అంశం పరిధిలోని ప్రశ్న కాదు.

**13) ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టుకు సంక్రమించిన అధికారాలు కేవలం ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టం అమలయ్యేలా చూడటానికి మాత్రమేనా లేక రాజ్యాంగంలోని నిబంధనల అమలు పద్ధతికి వ్యతిరేకంగా కూడా ఆదేశాలు ఇవ్వవచ్చా?**

పదో ప్రశ్న సమాధానంలో దీనికి సమాధానం ఉంది.

**14) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమస్య వచ్చినపుడు ఆర్టికల్ 131 కింద ఒరిజినల్ జ్యూరిసడిక్షన్ హెూదాలో సుప్రీంకోర్టు విచారించగలదు. ఇంకా ఏఏ అంశాల అధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమస్యల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోగలదు?**

అప్రస్తుతం కాబట్టి సమాధానం ఇవ్వడం లేదు.

సమాఖ్య వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర సంబంధాలు, గవర్నరు వ్యవస్త చాలా కీలకమైనవి. కేంద్ర రాష్ట్రాలలో ఒకే ప్రభుత్వం ఉంటే సమస్య లేదు. వేర్వేరు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడే గవర్నర్లకు ప్రభుత్వాలకు మధ్య బిల్లుల ఆమోదంలో అనేక తగవులొస్తున్నాయి. చట్టాలు చేసే క్రమంలో తలెత్తే భిన్న సందర్భాలను, పరిస్థితులు, పర్యవసానాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రపతి, గవర్నర్లు నిష్పాక్షికంగా వ్యవహరించాల్సి ఉంటుంది.

### తీర్పు నేపథ్యం

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అక్కడి చట్టసభ ఆమోదించిన 10 బిల్లులను తన వద్దనే సుదీర్ఘ కాలంగా తొక్కిపెట్టారు. దీనిపై ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. అయితే, గవర్నర్ బిల్లులను ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని కాలపరిమితి విధించింది. అలా గవర్నర్ ఆమోదం లేకుండానే తమిళనాడు ప్రభుత్వం ఆయా బిల్లులను నోటిఫై చేసింది. ఈ క్రమంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 2025 మే13న సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరారు. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలిపేందుకు రాష్ట్రపతికి, గవర్నర్లకు కోర్టులు గడువు విధించవచ్చా? అని ప్రశ్నించారు. దీనిపై సీజేఐ నేతృత్వంలో ఏర్పాటైన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# విద్యా హక్కు చట్టం -2009

**విద్యా హక్కు చట్టం 2009**

(Right to Education Act 2009)

1. మానవ మేధస్సు మిగతా జీవులకన్నా మానవుడు ఉన్నతంగా జీవనాన్ని గడపడానికి ఉపయోగ పడుతున్నది.
2. విద్యా హక్కును కలిగివున్న 135 దేశాల్లో భారత్ కూడా ఒకటి కావడం హర్షించదగ్గ విషయం.
3. నిరంతర అభ్యాసం ద్వారా జీవితకాలంలో ఆర్జించే విజ్ఞానాన్ని విద్య అంటారు. విద్య మానవ నాగరికతకు ప్రతిబింబం.
4. ఆధునిక ప్రపంచం మానవ వనరుల మీదనే ఆధారపడి కొనసాగుతున్నది.
5. సామాజిక వికాసానికి, మానవ జీవన ప్రమాణం మెరుగుదలకు విద్య కీలక సాధనం.
6. 86వ రాజ్యాంగ సవరణ చట్టం (2002) ద్వారా ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చడం జరిగింది.

❍దీని అమలుకు గాను 2009లో విద్యాహక్కు చట్టాన్ని తేవడం జరిగింది. దీని ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల మధ్య బాలబాలికలందరికి ఉచిత నిర్భంద ఉచిత విద్యను కల్పించడం ప్రభుత్వాల భాద్యతగా, ప్రజల హక్కుగా పరిగణించడం జరుగుతుంది.

**విద్యా హక్కు చట్టంలో ముఖ్యాంశాలు**

1. బాలబాలికందరికి ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యను అందించటం.
2. నివాసాలకు ఒక కిలోమీటర్ లోపల పాఠశాల ఏర్పాటు, దీనికోసం ప్రాథమికోన్నత పాఠశాలలో 1-5 వరకు కొత్తగా తరగతులను ఏర్పాటుచేయడం, ప్రాథమిక పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా మార్చడం.
3. వయసు ఆధారంగా తరగతులలో ప్రవేశానికి అవకాశం కల్పించడం.
4. ప్రతి పాఠశాలలో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి 30:1 గా ఉండాలి.
5. పాఠశాల యాజమాన్యంలో 75% మంది సభ్యులు పిల్లల తల్లిదండ్రులు ఉండాలి.
6. ప్రైవేట్ పాఠశాలలు 25% సీట్లను పేద పిల్లలకు కేటాయించాలి.

**చట్టం సమీక్ష:**

1. ప్రస్తుతం దేశంలో ప్రాథమిక విద్యను అభ్యసించాల్సిన 1.9 కోట్ల మంది పిల్లల్లో 80 లక్షలమంది బడి బయట ఉన్నారు. అనగా 40% మంది విద్యకు దూరంగా ఉండగా, డ్రాప్ అవుట్స్ 5 వ తరగతిలో 25%, 8వ తరగతిలో 50% ఉండటం వంటివి ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్య బలహీనతను తెలుపుతున్నది.
2. చట్టం అమలు వ్యయంలో 45% రాష్ట్రాలు భరించాల్సి ఉంటుంది. కాని కొన్ని రాష్ట్రాలు 10% మించి వ్యయం చేయలేకపోతున్నాయి.




3. విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలంటే 5 సంవత్సరాలకు సగటున 1.71 లక్షల కోట్లు అవసరమవుతాయి.
4. ఈ చట్టం ప్రభావం వల్ల షెడ్యూల్డ్ కులాల, తెగల విద్యార్థులు ఎక్కువ శాతం ప్రాథమిక విద్యలో ప్రవేశాన్ని పొందడం హర్షించదగ్గ విషయం.

❍ సుప్రీంకోర్టు 1993లో (ఉన్నికృష్ణన్ కేసులో) రాజ్యాంగంలోని 21వ నిబంధనలోని జీవించే హక్కును, నిబంధన 45లోని విద్యాహక్కులో కలిపి చూడాలని ఆర్థిక, సాంఘీక కారణాలతో 14 సంవత్సరాలలోపు పిల్లలు చదువుకు దూరమయ్యే పరిస్థితులు కొనసాగరాదని తీర్పునిచ్చింది. కోటి అరవై లక్షలకు పైగా వున్న 6-14 సంవత్సరాలలోపు వున్న బడిలోలేని పిల్లలకు ప్రాథమిక విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ఈ విద్యా హక్కు చట్టాన్ని రూపొందించారు. విద్యను సామాజిక మార్పుకు, సమానవకాశాల సాధనకు మార్గంగా గుర్తించాలి. దేశంలో పాఠశాల విద్యను పూర్తి చేయ గలగుతున్నవారు 30% మించడం లేదు. నిర్బంధ ప్రాథమిక విద్య అమలులో కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు మరియు పిల్లల తల్లిదండ్రులు కూడా బాధ్యులుగా ఉంటారు.

❍6 నుంచి 14 సంవత్సరాల వయోగ్రూపులోని పిల్లలు గౌరవంగా జీవించేందుకు వారికి ఉచిత, నిర్బంధ విద్యహక్కు అవకాశం కల్పిస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

❍ భారత రాజ్యాంగంలోని 21 వ ప్రకరణ హుందాగా జీవించేందుకు కల్పించిన హక్కులో ఉచిత విద్యాబోధన ఒక భాగమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. 6 నుంచి 14 సంవత్సరాల మధ్య పిల్లలందరికీ పొరుగున ఉన్న పాఠశాలలో ఉచిత, నిర్బంధ విద్య అందుబాటులో ఉండాలని, ఇది వారి హక్కుని, విద్యాహక్కు చట్టం స్పష్టం చేసింది. ప్రాథమిక విద్య ముగిసే వరకూ ఈ హక్కు అమలులో ఉంటుందని పేర్కొన్నది.

❍ విద్యా హక్కును విడిగా పరిగణించడం సరికాదని, రాజ్యాంగంలోని 14, 19(1) (జి), 21 ప్రకరణలకు జోడించి చూడాల్సి ఉంటుందని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. జీవించే హక్కులో విద్యాహక్కు అంతర్భాగంగా ఉంది. తగిన ఆరోగ్య సదుపాయం పొందే హక్కు కూడా అందులో చేరి ఉంది. ఈ చట్టం చెయ్యటంలో ఉద్దేశ్యం తరాల మధ్య సమానత్వం కల్పించడం. ఈ హక్కు జీవించే హక్కు కిందకు వస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించటం జరిగింది.

**ప్రాథమిక విద్యా విధానంలోని లోపాలు:**

1. విద్యార్థి ఉపాద్యాయ నిష్పత్తి సరిగా లేకపోవడం,
2. పేదరికం,
3. నిరక్షరాస్యత వల్ల డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటం,
4. ఉపాధ్యాయుల కొరత,
5. లింగ వివక్షత,
6. సెలవులు,
7. ఉపాధ్యాయులను ఇతర పనులకు ఉపయోగించటం,
8. జిడిపిలో కేటాయింపులు
9. శిక్షణ లేకపోవడం,
10. పరీక్షా విధానంలో లోపాలు,
11. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు ఎక్కువగా ఉండటం.

**సర్వశిక్షా అభియాన్ (2000-01):**

1. సామాజిక యాజమాన్య వ్యవస్థ ద్వారా ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడం.
2. కొత్త పాఠశాలల ఏర్పాటు.
3. ఉన్న వాటిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి.
4. టీచర్లకు శిక్షణ.
5. బలహీన వర్గాల పిల్లలకు అధిక ప్రాధాన్యత.
6. కంప్యూటర్ ద్వారా విద్యా బోధన,.
7. పంచాయతీరాజ్ సంస్థల సహకారంతో
8. 2003 నాటికి పిల్లలందరిని పాఠశాలలో చేర్చేందుకు మళ్లీ బడికి కార్యక్రమం.

**మద్యాహ్న భోజన కార్యక్రమం (2003):**

పాఠశాల పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం

**విద్యా వాహిని (2003):**

1. సమాచార సాంకేతిక విజ్ఞానం ద్వారా విద్యాభ్యాసం, ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలను ఇంటర్నెట్ ద్వారా అనుసంధానం.
2. ఐ. టి విద్య, ఇంటర్నెట్ సౌకర్యం.
3. ఆన్లైన్ లైబ్రరీ, వెబ్ ప్రసారం, కంప్యూటర్ నెట్.
4. మన రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో 20 పాఠశాలలు.
5. మాధ్యమిక విద్య, మాద్యమికోన్నత విద్య, జీవనోపాధి కల్పనకు ప్రాధాన్యతనివ్వడం.
6. ఉన్నత విద్య - సమాజంలో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ మార్పుకు సాంకేతిక విద్యను ప్రోత్సహించడం.

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



## జనరల్ నాలెడ్జి

1. S. I. R... అనగా : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సింపుల్ గా.. సర్ అంటారు.
2. S. I. M. A... సైమా అనగా : సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డు
3. P. O. S. C. O.... పోస్కో అనగా : ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్
4. D. W. C. R. A..డెవలప్మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్.
5. M. E. P. M. A : మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పోవర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్.
6. భారత్, సోవిట్ వాణిజ్య ఒప్పందం కుదిరిన సంవత్సరం (1953)
7. అన్వస్త్ర నివారణ ఏ సంవత్సరం లో ఆ మోదించారు (1968)
8. చైనా ఏ సంవత్సరం లో కమ్యూనిస్ట్ రాజ్యాంగా ఎర్పడింది (1949)
9. శ్రీలంక కు "స్వేచ్ఛ "వచ్చిన సంవత్సరం (1948,ఫిబ్రవరి, 4)
10. I. P. K. F ను భారత్ శ్రీలంకకు ఏ సంవత్సరం లో పంపింది (1987)
11. I. P. K. F: ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్
12. ప్రథమ అలీనొద్యమం ఏ సంవత్సరం లో జరిగింది (1961)
13. జాతీయ అత్యవసర పరిస్థితి విధించిన సంవత్సరం :(1975 నుండి 1977 వరకు )
14. జనతా పార్టీ అధికారంలో వచ్చిన సంవత్సరం (1977 నుండి 1988)
14. దేశంలో ఇంతవరకు ప్రకటింపబడని అత్యవసర పరిస్థితి (ఆర్థిక అత్యవసర పరిస్థితి)
15. అత్యవసర పరిస్థితులు ఎన్ని రకాలు? వాటి నిబంధనలు ఏవి?

A: అత్యవ సర పరిస్థితులు మూడు రకాలు

1. జాతీయ అత్యవసర పరిస్థితి (352)
2. రాజ్యాంగ అత్యవసర పరిస్థితి (356)
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి (360)



కనుమ ఎల్లారెడ్డి
విశ్రాంత పౌరశాస్త్ర అధ్యాపకులు

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి



### మొక్కలు నుండి ఆహారోత్పత్తి (8వ తరగతి)

**1. పాల ఉత్పత్తిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉన్న దేశాలు వరుసగా?**
1. ఇజ్రాయెల్, అమెరికా, జపాన్
2. ఇజ్రాయెల్, జపాన్, అమెరికా
3. అమెరికా, ఇజ్రాయెల్, జపాన్
4. అమెరికా, జపాన్, ఇజ్రాయెల్

**2. ఏ నెలలో పాల ఉత్పత్తి తక్కువగా ఉంటుంది?**
1. జనవరి, ఫిబ్రవరి 2. మార్చి, ఏప్రిల్
3. ఏప్రిల్, మే 4. మే, జూన్

**3. పాల ఉత్పత్తి గరిష్ఠంగా ఏ నెలలో ఉంటుంది?**
1. అక్టోబరు 2. నవంబరు
3. డిసెంబరు 4. జనవరి

**4. మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను ఎక్కువగా పెంచుతున్న పశుజాతి ఏది?**
1. హర్యానా 2. నాగ్‌పురి
3. జాఫ్రాబాడి 4. ముర్రా

**5. ఆకులపై తెలుపు, నలుపు, పసుపు మరియు గోధుమ రంగు మచ్చలు ఏర్పడితే అది ఏ సూక్ష్మజీవి పెరుగుదలను సూచిస్తుంది?**
1. వైరస్ 2. బాక్టీరియా
3. శిలీంద్రం 4. కీటకాలు

**6. పులిచింత అను కలుపుమొక్క ఏ పంటలలో పెరుగుతుంది?**
1. పొగాకు, మల్లె 2. పొగాకు, ప్రత్తి
3. మిరప, పొగాకు 4. మిరప, ప్రత్తి

**7. ఆకుల రంగులు కోల్పోవటానికి కారణమయ్యే సూక్ష్మజీవులు ?**
1. బాక్టీరియా, శిలీంద్రాలు
2. వైరస్, శిలీంద్రాలు 3. వైరస్, కీటకాలు
4. బాక్టీరియా, వైరస్‌లు

**8. రైతులు కలుపుమొక్కలు తీయటానికి ఉపయోగించే పరికరాలు?**
1. గుంటక, దంతె 2. గుంటిక, దంతె
3. గుంటక, గొర్రు 4. గుంటిక, గొర్రు

**9. ద్విదళబీజ కలుపు మొక్కలను నాశనం చేయు రసాయనం?**
1. 2-4 డైక్లోరో ఫినాక్సీ ఆమ్లం
2. 2-4 డైక్లోరో అసిటిక్ ఆమ్లం
3. 2-4 డైక్లోరో ఫినాప్తలిన్ ఆమ్లం
4. 2-4 డైక్లోరో ఫినాక్సీ అసిటిక్ ఆమ్లం

**10. పార్థీనీయం (వయ్యారిభామ) మొక్క మన దేశానికి ఎలా వచ్చింది?**
1. ఆస్ట్రేలియా నుండి వరి పంటతో పాటు
2. ఆస్ట్రేలియా నుండి గోధుమ పంటతో పాటు
3. అమెరికా నుండి వరి పంటతో పాటు
4. అమెరికా నుండి గోధుమ పంటతో పాటు




**11. వరి మొక్కలు ఎన్ని రోజుల్లో నాటు దశకు వస్తాయి?**
1. 14 నుండి 20 రోజులు
2. 14 నుండి 30 రోజులు
3. 14 నుండి 40 రోజులు
4. 14 నుండి 50 రోజులు

**12. సరైన వాటితో జతపరుచుము**
1. ఆఫ్రికా ఎ. ఒరైజా గ్లుమెప్లొట్యులా
2. అమెరికా బి. ఒరైజా గ్లబెర్రియా
3. నెల్లూరు సి. సోనా రకం బియ్యం
4. కర్నూలు డి. మొలగొలుకులు
1. ఎ,బి,సి,డి 2. బి,ఎ,డి,సి
3. ఎ,బి,సి,బి 4. ఎ,బి,డి,సి

**13. మడ్లగొర్రు పరికరం ఉపయోగం?**
1. నేలను దున్నడం
2. నేలను చదును చేయడం
3. కలుపు తీయడం
4. విత్తనాలు చల్లడం

**14. BHC ని విస్తరింపుము.**
1. బెంజీన్ హెక్సా క్లోరిన్
2. బెంజీన్ హెప్టా క్లోరైడ్
3. బెంజీన్ హెక్సా క్లోరైడ్
4. బెంజీన్ హెప్టా క్లోరిన్

**15. పాలలో ఉండు విటమిన్లు ఏవి?**
1. ఎ,బి,డి 2. ఎ,డి,కె
3. ఎ,డి,సి 4. ఎ,డి,ఇ

16. ఎన్ఇసి ను విస్తరింపుము.
1. నేషనల్ ఎగ్ కో-ఆపరేటింగ్ కమిటీ
2. నేషనల్ ఎగ్ కంట్రోల్ కమిటీ
3. నేషనల్ ఎగ్ కమాండ్ కమిటీ
4. నేషనల్ ఎగ్ కో-ఆపరేషన్ కమిటీ

**17. కోడిగుడ్డు పొదగడానికి అనువైన ఉష్ణోగ్రత?**
1. 32-34 2. 34-35
3. 36-37 4. 37-38

**18. నిమ్మచెట్టు ఆకులు, కాయలపై మచ్చలు, వాటిపై పొడిలాంటి పదార్థం ఉంటే అది దేని పెరుగుదలను సూచిస్తుంది?**
1. వైరస్ 2. బాక్టీరియా
3. శిలీంద్రాలు 4. కీటకాలు

**19. ఏ కలుపుమొక్కను పరిశ్రమలో ఫెకో కొల్లాయిడ్‌గా ఉపయోగిస్తారు?**
1. అజార్, అజార్ 2. అనార్, అనార్
3. అచార్, అచార్ 4. అగార్, అగార్

**20. ఎపిస్ టింక్చర్‌ను దేని నుండి తయారు చేస్తారు?**
1. తేనెటీగల విసర్జితం
2. తేనెటీగల మైనం
3. తేనెటీగల విషయం
4. తేనెటీగల ఎంజైములు

**జవాబులు :**
1)1, 2)3, 3)2, 4)4, 5)3, 6)4, 7)4, 8)2, 9)4, 10)4, 11)3, 12)2, 13)3, 14)3, 15)4, 16)4, 17)4, 18)1, 19)4, 20)3



D. Sai Sree Reddy
Content Writer

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ



❍ 1943 నాగపూర్ ప్రణాళిక ప్రకారం దేశంలోని రోడ్డు మార్గాలు 4 రకాలు.
1. జాతీయ రహదారులు
2. రాష్ట్ర రహదారులు
3. జిల్లా రహదారులు
4. పంచాయితీ రహదారులు

**జాతీయ రహదారులు :**

❍ దేశంలో తొలి జాతీయ రహదారి అశోకుడు నిర్మించగా 16వ శతాబ్దంలో షేర్షా ఢాకా (బంగ్లాదేశ్) - లాహోర్ (పాకిస్తాన్) మధ్య దానిని పునరుద్ధరించారు.

**ముఖ్యమైన జాతీయ రహదారులు :**

❍ ఎన్.హెచ్.1 - శ్రీనగర్-లేహ్ (జమ్ము & కాశ్మీర్, లఢఖ్) - 534 కి.మీ.

❍ ఎన్.హెచ్. 2 - డిబ్రూగర్-సియాహా (అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం) - 1326 కి.మీ.

❍ ఎన్.హెచ్.3 - అమృతసర్-లేహ్ (పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, లఢఖ్) 990 కి.మీ.

❍ ఎన్.హెచ్.4 - పోర్ట్‌బ్లేయర్-లామియ బే (అండమాన్ & నికోబార్ దీవులు) - 333 కి.మీ.

❍ ఎన్.హెచ్. 5 - ఫిరోజ్‌పూర్-షిప్కిలా (పంజాబ్, చండీఘర్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్) - 700 కి.మీ.

❍ ఎన్.హెచ్.6 - జోర్బాట్ - జోఖావ్తర్ (మేఘాలయ, అస్సాం, మిజోరం) - 676 కి.మీ.

❍ ఎన్.హెచ్. 7 - ఫజిల్కా-మనపాస్ (పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్) - 854 కి.మీ.



రోడ్డు రవాణా

❍ ఎన్.హెచ్.8 - కరీంగంజ్-మైత్రిసేతు (అస్సాం, త్రిపుర) - 375 కి.మీ.

❍ ఎన్.హెచ్.9 - ఫజిల్కా-జుల్జిబి (పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్) - 954 కి.మీ.

❍ ఎన్.హెచ్.10 - సిల్‌గురి-నాథూలా (పశ్చిమ బెంగాల్, సిక్కిం) - 174 కి.మీ.

❍ భారతదేశంలో పొడవైన జాతీయ రహదారి - ఎన్.హెచ్. 44 (జమ్ము&కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యాణా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు) 4225 కి.మీ. (ఎన్.హెచ్. 44 శ్రీనగర్ నుండి కన్యాకుమారి)

❍భారతదేశాన్ని తూర్పు మరియు పశ్చిమ భాగాలుగా వేరుచేస్తున్న జాతీయ రహదారి ఎన్.హెచ్. 44

❍భారతదేశంలో అతి చిన్న జాతీయ రహదారి : ఎన్.హెచ్. 548 (మహారాష్ట్ర) 5 కి.మీ. మరియు ఎన్.హెచ్. 118 (జార్ఖండ్) 5 కి.మీ. (అసంబని నుండి జంషెడ్‌పూర్)

❍ ఎన్.హెచ్. 548 (జవహర్‌లాల్‌నెహ్రూ ఓడరేవు నుండి ఎన్.హెచ్.348 కలుపుతుంది)

**స్వర్ణ చతుర్భుజి రోడ్డు అభివృద్ధి పథకం :**

❍ భారతదేశంలోని నాలుగు ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, మరియు కోల్‌కత్తా హైవేలను అనుసంధానించే ఒక ప్రాజెక్టు (6 లేన్ల సూపర్ హైవేలను నిర్మించడం)

❍ భారతదేశంలో అతి పొడవైన రోడ్డు బ్రిడ్జి : భూపేన్ హజారికా సేతు. 9.15 కి.మీ. (ధోలా-సాదియా వంతెన) ఇది అస్సాం రాష్ట్రంలో (బ్రహ్మపుత్ర నది) పై నిర్మించబడినది. (ఉపనది లోహిత్ నదిపైన)

❍ భారతదేశంలో అతి పొడవైన రైల్ కం రోడ్డు బ్రిడ్జి : బోగిబిల్ బ్రిడ్జి ఇది అస్సాం రాష్ట్రంలో దిబ్రూగర్ నుంచి అరుణాచల ప్రదేశ్‌లో పాసిగాట్ వరకు బ్రహ్మపుత్ర నది పై 4.94 కి.మీ మేర నిర్మించబడినది.

❍ భారతదేశంలో అత్యంత ఎత్తైన రోడ్డు : లడఖ్‌లోని మిగ్ లా పాస్ (19,400 అడుగులు)

❍ దేశంలోని రోడ్డు మార్గాల పొడవు 66.71 లక్షల కి.మీ. వీటిలో ఎక్స్‌ప్రెస్‌హైవేలు 1565 కి.మీ, జాతీయ రహదారులు 1,46,145 కి.మీ,. రాష్ట్ర రహదారులు 1,79,535 కి.మీ జిల్లా రహదారులు 6,32,154 కి.మీ గ్రామీణ రహదారులు 45,35,511కి.మీ. ఉన్నాయి.



పొదం సుధాకర్
ఫ్యాకల్టీ:9849972622

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**నవంబరు 17 - నవంబరు 23**

- మానవత్వానికి వ్యతిరేకంగా క్రూర నేరాలకు పాల్పడ్డారనే కారణంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తున్నట్లు ఆ దేశ ప్రత్యేక ట్రిబ్యునల్ ప్రకటించింది.
- అత్యధిక కాలం అమెరికాలో కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసింది.
- నేపాల్‌లో ప్రభుత్వం పగటిపూట కర్ఫ్యూను తిరిగి విధించడాన్ని నిరసిస్తూ బారా జిల్లాలో వందలాది యువత ఆందోళనలు చేపట్టారు.
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ దళాలు మరోసారి దాడులకు పాల్పడ్డాయి.
- అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్న 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్పాక్సేలా' అని నామకరణం చేశారు.
- ఆస్ట్రియన్ చిత్రకారుడు గుస్తావ్ క్లిమ్ట్ గీసిన ఎలిజబెత్ లెడెరర్ పెయింటింగ్‌కు వేలంలో రూ.2,091 కోట్లు ధర పలికింది.
- బ్రెజిల్‌లోని బెలెం నగరంలో జరుగుతున్న కాప్ 30 సమావేశంలో విడుదల చేసిన 'వాతావరణ మార్పు పనితీరు సూచిక-2026'లో భారత్ 13 స్థానాలు కిందికి దిగజారి 23వ స్థానం పొందింది.
- కృత్రిమ మేధ (ఏఐ) చెప్పేదంతా గుడ్డిగా నమ్మొద్దని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ యూజర్లను హెచ్చరించారు.
- నోబెల్ బహుమతి గ్రహీత దలైలామా గ్రామీ అవార్డులకు నామినేట్ అయ్యారు.
- ఢిల్లీ ఎర్రకోటకు సమీపంలో జరిగిన పేలుడును ఉగ్రవాద దాడిగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పేర్కొన్నారు.
- లారెన్స్ బిష్ణోయ్ సోదరుడైన గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను అమెరికా భారత్‌కు అప్పగించారు.
- 2025 సంవత్సరానికి గాను కేంబ్రిడ్జ్ నిఘంటువు ఈ ఏడాది పదంగా 'పారాసోషియల్' నిలిచింది.
- బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో తిరుగుబాటు కుట్రకు సంబంధించిన కేసులో అరెస్టయ్యారు.

## రాష్ట్రీయం

**నవంబరు 17 - నవంబరు 23**

- ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం జరుపుకున్నారు.
- ఫార్ములా ఈ-కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతించారు.
- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పుట్టపర్తి వచ్చారు.
- ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి జిల్లాలోని మారేడుమిల్లిలో పోలీసులు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా సహా ఆరుగురు నక్సలైట్లు మృతి చెందారు.
- వైజాగ్ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.
- షెడ్యూల్డు కులాలకు ఇస్తున్న రిజర్వేషన్లలోనూ క్రీమీలేయర్ విధానం ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు.
- ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు(73) కన్నుమూశారు.
- సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన 45 మంది హైదరాబాదీలకు మదీనలో సామూహిక అంత్యక్రియలు నిర్వహించారు.

## జాతీయం

**నవంబరు 17 - నవంబరు 23**

- బీహార్ సీఎంగా నితీశ్ కుమార్ పదోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పలు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు.
- స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఇండియాలో నెలకు 36 జీబీ డేటా వాడుతున్నట్లు ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్టు పేర్కొన్నది. ప్రపంచంలోనే ఇది అత్యధిక వినియోగం 2031 నాటికి మొబైల్ డేటా వినియోగం సగటున నెలకు 65 జీబీ వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు నివేదికలో వెల్లడించారు.
- రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సుప్రీంకోర్టు వెల్లడించింది.
- మౌంట్ అబూలోని 1.2 మీటర్ల టెలిస్కోప్ అందించిన 3I/ATLAS తోకచుక్కకు చెందిన కొత్త ఇమేజ్‌ను ఇస్రో విడుదల చేసింది.
- ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం, 2021ని సుప్రీంకోర్టు రద్దు చేసింది.
- పీఎం-కిసాన్ పథకం 21వ విడత సాయం కింద రూ.18 వేల కోట్లను కేంద్రం విడుదల చేసింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా 9 కోట్ల మందికిపైగా సన్న, చిన్నరైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం-కిసాన్ నిధులు విడుదలయ్యాయి



- ఇస్రో గగన్‌యాన్ యాత్రలో మరో ముందడుగు వేసింది. నవంబర్ 7న మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన పరీక్షల్లో ఎల్‌వీఎం3 రాకెట్‌ను నడిపించే సీఈ20 క్రయోజెనిక్ ఇంజిన్‌ను కొత్త 'బూట్‌స్ట్రాప్ మోడ్'లో విజయవంతంగా స్టార్ట్ చేసింది.
- భారతీయులకు వీసా-ఫ్రీ ఎంట్రీని రద్దు చేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని మహారాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- అసోం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2028లో చేపట్టబోతున్న చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది.
- ప్రపంచంలో అత్యధిక జన సాంద్రత గల 50 నగరాల్లో 12 నగరాలు మన దేశంలోనే ఉన్నాయి. ఒక చదరపు కిలోమీటరుకు దాదాపు 30,000 జనాభాతో ఈ జాబితాలో ముంబై అగ్రస్థానంలో నిలిచింది. చదరపు కి.మీ.కి 20,000 మందికిపైగా జనాభాతో ముంబై, సూరత్, అహ్మదాబాద్, బెంగళూరు టాప్ టెన్‌లో నిలిచాయి.
- ప్రతిష్టాత్మక వరల్డ్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్లు తొమ్మిది స్వర్ణాలతో కొత్త చరిత్ర లిఖించారు.
- స్పామ్, మోసపూరిత కాల్స్‌కు అడ్డుకట్ట వేసేందుకు టెలికామ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా సంస్థ లతోపాటు ప్రభుత్వ విభాగాలు తమ సర్వీస్, లావా దేవీల కాల్స్ కోసం తప్పనిసరిగా '1600' తో మొదలయ్యే నంబర్ సిరీస్‌ను ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేసింది.
- గోవాలో ఈ నెల 20 నుంచి 28 వరకు 56వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఐఎఫ్ఎఫ్ఐ) నిర్వహిస్తున్నారు.
- 2019-2020లో పార్లమెంట్ ఆమోదించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది.



# విద్య, ఉద్యోగ సమాచారం

### 362 మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) ఉద్యోగాలు

కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని ఇంటెలిజెన్స్ బ్యూరో (Intelligence Bureau) దేశ వ్యాప్తంగా మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 362 మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) ఉద్యోగాలను భర్తీ చేస్తారు. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 22వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు.

**తెలుగు రాష్ట్రాలలో పోస్టుల సంఖ్య వివరాలు...**

హైదరాబాద్‌లో పోస్టుల సంఖ్య: 06

విజయవాడలో పోస్టుల సంఖ్య: 03

**అర్హతలు**

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి.

**వయోపరిమితి**

దరఖాస్తుదారుల వయోపరిమితి తప్పనిసరిగా 2025 డిసెంబర్ 14వ తేదీ నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీకి 3 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10 ఏళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. అర్హతలున్నవారు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 22, 2025వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. డిసెంబర్ 14, 2025వ తేదీ వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది.

**దరఖాస్తు ఫీజు** - దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.650 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎం, పీడబ్ల్యూబీడీ, మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు.

**ఎంపిక విధానం**

ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల ఆధారంగా తుది




ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.18,000 నుంచి రూ.56,900 వరకు జీతంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు https://www.mha.gov.in/en/notifications/vacancies వెబ్‌సైట్‌లో చూడండి.

### గ్రూప్ 2 ఎంపిక జాబితా రద్దుతీర్పుపై అప్పీలుకు టీజీపీఎస్సీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2015 గ్రూప్ 2 ఎంపిక జాబితాను రద్దు చేస్తూ ఇటీవల రాష్ట్ర హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. డబుల్ బబ్లింగ్, వైట్నర్ వినియోగం, తుడిచివేతలున్న పార్ట్ బీ పత్రాలను పునఃమూల్యాంకనం చేయడం చెల్లదని హైకోర్టు తీర్పులో పేర్కొంది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగినట్లు కనిపిస్తున్నప్పుడు వాటిని పక్కన పెట్టకపోవడం సర్వీస్ కమిషన్ తప్పిదమని స్పష్టం చేస్తూ ఆ ఎంపికలను రద్దు చేసింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై అప్పీలుకు వెళ్లాలని టీజీపీఎస్సీ భావిస్తోంది. గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు లోబడి కమిషన్ ఫలితాలు వెల్లడించిందని పేర్కొంటూ కమిషన్ అప్పీలు దాఖలు చేయనుంది. మరోవైపు 2016 నుంచి ఎంపికైన అభ్యర్థులంతా ఆరేళ్లుగా ఉద్యోగాలు చేస్తు సర్వీసుల్లో కొనసాగుతున్నారు. దీంతో కమిషన్‌తోపాటు ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న వారూ కూడా ఈ తీర్పుపై పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.

తెలంగాణలో గ్రూప్ 2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2015లో 439 పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ తర్వాత అదనంగా 593 పోస్టులకు ఖాళీలు ఏర్పడటంతో 2016లో అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 1,032కు పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోస్టులకు 7.89 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ 2016 నవంబరు 11, 13 తేదీల్లో రాతపరీక్షలు నిర్వహించింది. పరీక్ష సమయంలో కొందరు అభ్యర్థులు తప్పుగా బబ్లింగ్ చేయడం వల్ల వాటిని సరిదిద్దే క్రమంలో వైట్‌నర్‌తో దిద్దడంతో న్యాయ వివాదం తలెత్తింది. ఈ వివాదం కోర్టులో రెండేళ్లపాటు కొనసాగింది. అయితే అనూహ్యంగా సాంకేతిక కమిటీ సిఫార్సు చేయడంతో ఆ సమాధాన పత్రాలను కూడా మూల్యాంకనం చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా మూల్యాంకనం చేశారంటూ కొందరు అభ్యర్థులు 2019లో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు తాజాగా తీర్పును వెలువరిస్తూ ఈ ఎంపిక జాబితా చెల్లదంటూ నియామకాలను రద్దు చేసింది.

### ఏపీ టెన్త్ పరీక్షల షెడ్యూల్

2025-26 విద్యా సంవత్సరానికి పదో తరగతి పరీక్షలు 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి.

మార్చి 16 - ఫస్ట్ లాంగ్వేజ్

మార్చి 18 - సెకండ్ లాంగ్వేజ్

మార్చి 20- ఇంగ్లీష్ , మార్చి 23 - గణితం

మార్చి 25 - భౌతిక శాస్త్రం

మార్చి 28 - జీవశాస్త్రం

మార్చి 30 - సోషల్ స్టడీస్

మార్చి 31 -ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్ 2)

ఏప్రిల్ 1 - ఒకేషనల్ కోర్సు